విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 243 | volume: 1, Issue: 243 | గురువారం 02 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR: BHUPATHI SANTHOSH


## మోదీ ఆధ్వర్యంలో సీసీఎస్ భేటీ




**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ భద్రత, ఇంధన సరఫరా, ఆర్థిక స్థిరత్వంపై సమీక్షించేందుకు ప్రధానమంత్రి చీఘితీవఅంతీఘ వీశీంఱ అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) కీలక భేటీ జరగనుంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో దేశంలో చమురు రవాణా, నిల్వలు, లభ్యత వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరగనుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడుతున్న మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావాన్ని విశ్లేషించనున్నారు. ఇలాంటి పరిణామాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సీసీఎస్ దేశంలో అత్యున్నత భద్రతా వ్యవస్థగా గుర్తించబడుతుంది. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు. అవసరాన్ని బట్టి వ్యవసాయం, రవాణా, వాణిజ్యం, రైల్వేలు, షిప్పింగ్, పెట్రోలియం, విద్యుత్, ఆహారం, ఎరువులు, వైమానిక రంగాలకు చెందిన మంత్రులు కూడా హాజరవుతారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇప్పటికే దేశంలో చమురు సరఫరాపై ఒత్తిడి పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరగడం వల్ల విమానయాన రంగం, రవాణా రంగాలపై ప్రభావం పడుతోంది. విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం వల్ల విమానయాన సంస్థలకు అదనపు భారంగా మారుతోంది. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ వంటి రంగాలపై కూడా ఇంధన సంక్షోభం ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం ఉండే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశ భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సీసీఎస్ భేటీ ద్వారా భవిష్యత్తు వ్యూహాలకు దిశానిర్దేశం చేసే కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## సిద్ధగంగ మఠంలో గురువందన మహోత్సవం




**తుమకూరు:** కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లాలో ఉన్న సిద్ధగంగ మఠంలో డాక్టర్ శ్రీ శ్రీ శివకుమార మహాస్వామీజీ 119వ జయంతి, గురువందన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ కృషి, ప్రజా సేవ, జాతీయ సేవ అన్నీ ఒకదానికొకటి అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సమాజానికి సేవ చేయాలంటే ఆధ్యాత్మికత అనే పునాది ఎంతో అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత మనిషిని సేవా మార్గంలో నడిపిస్తుందని, దీర్ఘకాలికంగా సమాజానికి మేలు చేసే శక్తిని అందిస్తుందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ప్రజా సేవలో నిబద్ధత పెంపొందించడానికి ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుందని ఆమె వివరించారు. డాక్టర్ శ్రీ శ్రీ శివకుమార మహాస్వామీజీ స్ఫూర్తితో నడుస్తున్న సిద్ధగంగ మఠం పేద మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్యను అందిస్తూ గొప్ప సేవ చేస్తున్నదని రాష్ట్రపతి కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ మఠం ఒక ఆధారంగా నిలుస్తోందని అన్నారు. విద్య ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మఠం చేస్తున్న సేవలు సమగ్ర సమాజ నిర్మాణానికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి సేవా సంస్థలు దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. సేవా భావంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## మళ్లీ భారత్‌కు ఇరాన్ చమురు



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామంగా ఇరాన్ ముడి చమురుపై ఉన్న ఆంక్షలను అమెరికా సడలించడం అంతర్జాతీయ ఇంధన రంగంలో చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంతో భారత రిఫైనరీలు మళ్లీ ఇరాన్ చమురు కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఓ ఆయిల్ ట్యాంకర్ భారత్ వైపు బయల్దేరింది. ఖర్గ్ ద్వీపం వద్ద మార్చి 4న ఈ ట్యాంకర్‌లో ముడి చమురు లోడింగ్ చేసినట్లు సమాచారం. డేటా ఇంటెలిజెన్స్ సంస్థ క్లెప్లర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ట్యాంకర్ ఏప్రిల్ 4న గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ఈ ట్యాంకర్‌లో సుమారు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే ఈ చమురును భారత్‌లో ఏ రిఫైనరీ వినియోగించనుందనే విషయంపై ఇప్పటివరకు స్పష్టత లేదు. అయినప్పటికీ, ఇరాన్ నుంచి చమురు రవాణా పునఃప్రారంభం కావడం మార్కెట్‌లో కీలక సంకేతంగా భావిస్తున్నారు. ఒక దశలో దేశం దిగుమతి చేసుకునే మొత్తం చమురులో సుమారు 11.5 శాతం ఇరాన్ నుంచే వచ్చేది. 2018లో రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల వరకు దిగుమతి చేసుకున్న భారత్, 2019 మే నాటికి అది 2,68,000 బ్యారెళ్లకు తగ్గించింది. అమెరికా ఆంక్షల కారణంగా ఆ తర్వాత ఇరాన్ నుంచి చమురు దిగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు ఆంక్షల సడలింపుతో మళ్లీ ఇరాన్ చమురు భారత్‌కు చేరుకోవడం ప్రారంభమవుతుండటంతో భవిష్యత్తులో ఇంధన సరఫరా, ధరలపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సఖీ సెంటర్ సేవలను బలోపేతం చేయాలి




**పెద్దపల్లి:** హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం రంగంపల్లిలోని సఖీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సఖీ సెంటర్‌లో నిర్వహిస్తున్న రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కౌన్సిలింగ్ పొందుతున్న బాధిత మహిళలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హింసకు గురవుతున్న మహిళలకు తక్షణ సహాయం అందేలా సఖీ కేంద్రాలు పనిచేయాలని తెలిపారు. ప్రతి కేసును ప్రాధాన్యతగా తీసుకుని సమస్య పరిష్కారం వరకు నిరంతరం ఫాలోఅప్ చేయాలని అధికారులకు సూచించారు. బాధిత మహిళలకు అవసరమైన కౌన్సిలింగ్ సేవలతో పాటు అవసరమైతే న్యాయ సలహా కూడా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సఖీ కేంద్రం మహిళలకు భరోసా కలిగించే స్థలంగా మారాలని అన్నారు. గ్రామ స్థాయిలో సఖీ సెంటర్ సేవలపై అవగాహన పెంచాలని, మరింత మంది బాధితులు ముందుకు వచ్చి సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత ఫలితాలివ్వాలని, సేవల నాణ్యత పెంపుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.

## సైబరాబాద్‌లో ట్రాఫిక్ సమన్వయ సమావేశం



**హైదరాబాద్:** సైబరాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచేందుకు కీలక సమన్వయ సమావేశం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగింది. ఈ సమావేశంలో సైబరాబాద్ మున్సిపల్ సంస్థ కమిషనర్, పోలీసు అధికారులు, జోనల్ కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్, చీఫ్ ఇంజనీర్ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న నీటి నిల్వలపై ప్రత్యేకంగా చర్చించారు. తరచూ నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి అక్కడ తక్షణ పరిశీలనలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పరిశుభ్రత పర్యవేక్షణ, నిర్మాణ వ్యర్థాల పారవేత నియంత్రణ, చెత్త నిల్వ ప్రాంతాల గుర్తింపుకు పోలీసుల సీసీ కెమెరాల వినియోగంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అవసరమైతే మున్సిపల్ సంస్థ అదనపు కెమెరాలను ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. అలాగే నగరంలో ఉన్న చీకటి ప్రాంతాలను గుర్తించి వీధి దీపాల ఏర్పాటుపై పోలీసులతో కలిసి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రాత్రి సమయంలో భద్రతను పెంచేందుకు ఇది కీలకంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ, పాదచార మార్గాల మెరుగుదల, అక్రమ ఆక్రమణల తొలగింపుపై సంయుక్త చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను మెరుగుపరచేందుకు విభాగాల మధ్య సమన్వయం కీలకమని అధికారులు పేర్కొన్నారు. నిరంతర పర్యవేక్షణ, సమయానికి అమలు ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

## కేరళ తీరంలో మత్స్యకారుడి రక్షణ



**తిరువనంతపురం:** కేరళ తీరంలో సముద్రంలో కనిపించకుండా పోయిన ఒక మత్స్యకారుడిని భారత తీర రక్షక దళం విజయవంతంగా రక్షించింది. గాలింపు చర్యలు ప్రారంభించిన 36 గంటల తరువాత ఈ రక్షణ చర్య పూర్తయింది. మార్చి 30న తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకార పడవ నుండి ఒక వ్యక్తి కనిపించకుండా పోవడంతో వెంటనే శోధన, రక్షణ చర్యలు ప్రారంభించారు. సముద్రంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి కోస్ట్ గార్డ్ నౌకలు, విమానాలు రంగంలోకి దింపారు. ఈ ఆపరేషన్‌లో కోస్ట్ గార్డ్ నౌకలు, విమానాలు సమన్వయంతో పనిచేస్తూ సముద్రంలోని విస్తృత ప్రాంతాలను పరిశీలించాయి. గాలింపు చర్యలు తీవ్రంగా కొనసాగించడంతో చివరకు ఈరోజు ఉదయం 11:45 గంటలకు మత్స్యకారుడిని గుర్తించారు. గుర్తించిన వెంటనే అతన్ని సురక్షితంగా రక్షించి, ప్రథమ చికిత్స అందించారు. అనంతరం సమీప ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రక్షణ చర్య భారత తీర రక్షక దళం నిబద్ధత, సమర్థతను మరోసారి చాటిచెప్పింది. సముద్రంలో ప్రాణాలు రక్షించడంలో తమ బాధ్యతను అచంచలంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాణాలను కాపాడడమే తమ ప్రధాన లక్ష్యమని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా గాలింపు, రక్షణ చర్యలను కొనసాగిస్తామని తీర రక్షక దళం స్పష్టం చేసింది.

# పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి




**వేములవాడ,ఏప్రిల్ -01 (మన వార్త )**వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా,హౌకలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని,హౌనూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని,హౌరెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు,హౌకరెంట్ బిల్లులు,హౌరుణాల చెల్లింపు,హౌపారిశుధ్య పనులకు చెల్లింపులు,హౌఇతర ఖర్చులు ఉంటాయని,హౌతప్పనిసరిగాహౌ10హౌశాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లోహౌ1/3హౌశాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులుహౌ100హౌశాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తేహౌ15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి,హౌనీటి పన్ను,హౌట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని,హౌఅన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని,హౌతడి,హౌపొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు,హౌవైకుంఠధామాలు,హౌపబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు,హౌఅధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,హౌవైస్ చైర్మన్ నరాల శేఖర్,హౌమున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,హౌతహసీల్దార్ జయంత్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):** ఇటీవల వాతావరణంలో ఏర్పడిన మార్పులకు దెబ్బతిన్న వరి మొక్కజొన్న పంటలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్ ) పరిశీలించారు. దెబ్బతిన్న పంటల గురించి సంబంధిత వ్యవసాయ జిల్లా అధికారుల దృష్టి,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి రైతన్నలకు పంట నష్టం ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా జమ్మికుంట పట్టణ మరియు పరిసర గ్రామాలకు వచ్చే 9=15 కెనాల్ ప్రతి సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం ముందే కెనాల్ బంధుచేయండం వల్ల 100ల ఎకరాల్లో పంటలు నీరు లేక నేర్రలు ఏర్పడటం జరిగిందని స్థానిక డిఈ,ఈఈ లతో ఫోన్ లో మాట్లాడారు. కనీసం ఏప్రిల్ 10 వరకు కెనాల్ నీళు ్ళ వచ్చేలా సహకరించాలని తెలుపుతూ ఇట్టి సమస్య స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులకు మాట్లాడించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మా రైతన్నలకు కెనాల్ నీళ్ళు వచ్చేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్, దయ్యాల శ్రీనివాస్,కొమ్ము అశోక్,కొమ్ము నరేష్ ,మహేష్, ఓదెలు,సుధాకర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా..





**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలోని టిఎస్ కేసి- ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీనా మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్, టిఎస్ కేసి సెల్ సమన్వయకర్త కె. ఉమాకిరణ్ లు తెలిపారు. కళాశాలలో బుధవారం జాబ్ మేళా బ్రోచర్ ను ప్రిన్సిపాల్ బి.రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టూ గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాన్వేషణలో ఉన్న 18 సంవత్సరాల వయస్సు పైబడిన యువతీ యువకులు అలాగే కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో **SSC** పాసైన వారి నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ, **ITI**, ఎంబీఏ చేసిన వారికి అవకాశాలు ఉన్నాయన్నారు. కంపెనీలలో వివిధ హోదాలకు గల ఉద్యోగాలకు సంబంధించి నిర్వహస్తున్న ఇంటర్వ్యూలకు యువతీ యువకులు హాజరు కావచ్చని తెలిపారు. ఈ మేళాకు సంబంధించి ఎంపైర్ గ్రూప్, మెడ్ ప్లస్, మెరీనా పేయింట్స్, మహీంద్రా గ్రూప్, విన్సల్, టాటా ఫౌండేషన్ వంటి 13 కంపెనీ ప్రతినిధులు వారికి కావల్సిన సిబ్బందిని నియమించుకోవడానికి వస్తున్నారని తెలిపారు. ఇలాంటి మంచి కంపెనీల్లో ఉద్యోగం చేయాలనుకుంటున్న వారు ఈ మేళాకు హజరై ఉద్యోగావకాశాలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపల్ డాక్టర్.ఎస్. ఓదెలుకుమార్, అకాడమిక్ కో -ఆర్డినేటర్ డా.కె రాజేంద్రం, డాక్టర్ కే మాధవి, డాక్టర్ రాజకుమార్ , కిరణ్ కుమార్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులో 5%శాతం రాయితీ...



**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):**ఆస్తి పన్ను చెల్లింపుదారులను సకాలంలో చెల్లింపులు చేయడానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత సంవత్సరపు ఆస్తి పన్నుపై 01 ఏప్రిల్ 2026 నుండి ఈ నెల చివరి వరకు అమలులోకి వచ్చేలా 5 శాతం రాయితీని అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క



**వెంకటాపూర్ రామప్ప ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాస్ గౌడ్ రమ కుమారుడు ఆర్ అండ్ బి ఈఈ శ్రీకాంత్ గౌడ్ సౌమ్య వివాహానికి హన్మకొండలోని డి కన్వెన్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క మంత్రి సీతక్క వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,సీనియర్ నాయకులు సమ్మయ్య గారు తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్రగా వెళుతున్న హనుమాన్ భక్తులకు పండ్ల పంపిణీ

**-అన్నార్తులకు అన్నదానం తో పాటు స్వీటు అరటిపండ్ల పంపిణీ.....**

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్....**

**వేములవాడ ఏప్రిల్ 01 (మన వార్త )**ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1807 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన పండ్లు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా చిరంజీవి మరింగంటి ఆచార్య ప్రద్యుమ్న పుట్టినరోజు సందర్భంగా అమ్మ నాన్న మరింగంటి గిరిధరాచార్య మాధవి దంపతులు కీ.శే.పారువెళ్ల లక్ష్మి గారి జ్ఞాపకార్థం వీరికుమారుడు కోడలు సంతోష్ కుమార్ అశ్విని దంపతులు శాశ్వతదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్ర దించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు




# నాలుగు లేబర్ కోడ్ ల ను ఉపసంహరించుకోవాలి

**-పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదు....**

**-నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన సిఐటియు....**

**మధిర, ఏప్రిల్1( మన వార్త)**కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్త ఏప్రిల్ ఒకటిన నిర్వహించిన బ్లాక్ డే కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ రంగాలకు సంబంధించిన పలువురు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని సిద్ధం చేసిందని దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తమ ప్రభుత్వం అమలు జరపపోమని అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు.ఆ రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలుపరచాలా, వద్దా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో ఆర్గనైజేషన్ దూదిగం బసవయ్య,బేతి శ్రీనివాసరావు,గంతాల నాగేశ్వరావు,నంద్రు సుధారాణి,హైమావతి, విజయలక్ష్మి,దూదిగం శ్రీను,రామకృష్ణ,నక్క పుల్లారావు,చిన్నా,నగేష్, ఈశ్వరమ్మ,మల్లేశ్వరి, వివిధ సంఘాలకు సంబంధించిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఘనంగా మణికంఠ స్వామి జన్మదిన వేడుకలు...



**పెబ్బేరు.ఏప్రిల్ 01(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో "ఉత్తరా నక్షత్రం" సందర్భంగా మణికంఠ స్వామి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలమధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయం ప్రాంగణంలో భక్తులు ''స్వామి శరణాలతో'' మారుమోగించారు.భజన బృందం సభ్యులు డప్పు, డోలక్, తాళాలతో భక్తి గీతాలను ఆలపించగా, మహిళలు.పెద్దలు కలిసి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.భక్తులు సమూహంగా కూర్చొని భజన కీర్తనలు చేయడం.నమస్కార భంగిమలో స్వామివారిని ప్రార్థించడం జరిగింది.కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు.భక్తులకు అల్పాహార వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు.భజన బృందం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** మేడారం సమ్మక్క పూజారి రాణా రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడగా హన్మకొండలోని గార్డియన్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా బాలుడిని ప్రమర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించిన మంత్రి సీతక్క అలాగే తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన జేశ్వంత్ అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పలువురిని పరామర్శించి తొందరగా కోలుకోవాలని దైర్యం చెప్పారు వారి వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అడ్వకేట్లకు సంరక్షణ చట్టం పై అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01: (మన వార్తా ప్రతినిధి )**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అడ్వకేట్లకు సంరక్షణ చట్టం పై అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఏజీపీ పసుల కృష్ణ మండల ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దుమ్మాడి నరసయ్య హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా ఏజీపీ పసుల కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వారి మెనీ పేస్టోలో అడ్వకేట్ సంరక్షణ చట్టం తీసుకురావాలని పేర్కొందని మంథనిలో 2021లో అడ్వకేట్ వామనరావు దంపతుల మర్డర్ కేసు కు సంబంధించిన అనేక నివేదికలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ మెనీ పేస్టో లో పెట్టిన ప్రకారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి అడ్వకేట్లకు రక్షణతో పాటుగా అనేక సంక్షేమ పథకాల అమలు అంశాలను కులంకషంగా చర్చించి రక్షనే ప్రధాన ద్యేయంగా చట్టాన్ని చేయడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలక మండలికి కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ దేశంలో కూడా అడ్వకేట్ల సంరక్షణ చట్టం తీసుకువచ్చి కక్షి దారులకు న్యాయం చేసే క్రమంలో అడ్వకేట్లు వారి యొక్క వ్యక్తిగత విషయాలను పక్కనపెట్టి న్యాయం చేయాలనే ఉద్దేశంలో హత్యలు జరుగుతున్నాయన్నారు, అందుకే వారికి రక్షణ కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి బిల్లును పాస్ చేసినందుకుగాను పార్టీ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఎల్లారెడ్డి పేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటీ నరసయ్య మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశం లోపల అడ్వకేట్లకు రక్షణతో పాటు వారి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో సి ఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన సంరక్షణ సంక్షేమ కార్యక్రమాల బిల్లును ప్రవేశపెట్టి పాస్ కూడా చేయడం జరిగిందన్నారు. సమాజంలో సంఘ విద్రోక శక్తులు ఇతర వ్యక్తుల హత్యలు పెరిగిపోతున్నందున న్యాయం జరిగే విషయంలో న్యాయవాది పక్షాన నిలబడి అక్కడ హత్యలకు గురి అవుతున్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ వై చైర్మన్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయి ఎం ఎస్ పి అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి చెన్ని బాబు గుర్రాల రాజిరెడ్డి గుడ్ల శ్రీనివాస్ అఫ్జల్ మైబూబ్ తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ బ్లాక్ డే నిరసనలు

**-సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు...**

**పెబ్బేరు.ఏప్రిల్01 (మన వార్త ప్రతినిధి)**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో కార్మికుల ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే 4జూ లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. విద్యుత్ నవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేరళశీ.తమిళనాడు ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కార్మికులకు హామీ ఇచ్చారు.తెలంగాణలో రాష్ట్రంలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ.పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకటయ్య సిఐటియు మండల కన్వీనర్ ఉషన్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుదేవమ్మ సిఐటియు నాయకులు మన్నెం హమాలీ సంఘం నాయకులు బిసన్న రాజు. నాయకులు.రమాదేవి సుజాత.సుగుణ.చిన్నమ్మ గోవిందమ్మ.తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు ల్యాగల సతీష్ ను సన్మానించిన గౌడ సంఘ సభ్యులు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు ల్యాగల సతీష్, ను గౌడ సంఘ సభ్యులు నూతనంగా రెడ్డి యువజన సంఘం అధ్యక్షున్ని శాల్వా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్,చిదుగు దేవరాజ్ గౌడ్, చిదుగు పరశురాముల గౌడ్,పందిర్ల శ్రీనివాస్ గౌడ్, అతికం రవి, అతికం శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లేబర్ కార్డుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 1 మన వార్త :** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్‌లో జరిగిన లేబర్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అల్వాల్ ప్రాంతంలోని మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముందుగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు ఎమ్మెల్యే లేబర్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులతో మాట్లాడిన ఆయన, కార్మికుల సంక్షేమం ప్రభుత్వాల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. లేబర్ కార్డు ద్వారా కార్మికులు పలు సంక్షేమ పథకాలు, భద్రతా ప్రయోజనాలను పొందగలరని వివరించారు. అర్హత కలిగిన ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తాను నిరంతరం కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ డ్రైవర్స్ కు కంటి పరీక్షలు...

**-ఎస్సై యుగంధర్ రెడ్డి...**

**పెబ్బేరు.ఏప్రిల్ 01(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కంటి పరీక్షలకు పెబ్బేరు మండలంలోనీ ప్రైవేట్ డ్రైవర్స్ కు ఈ రోజు స్థానిక పెబ్బేరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించిరు. ఎస్సైమాట్లాడుతూ జిల్లా అధికారులు ఆదేశానుసారంగా ప్రవేట్ డైవర్స్ లో మధు మేహం ఉన్నవారిలో కంటిచూపు దెబ్బతిని ప్రమాదం ఎక్కువగా ఉంటుందని మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందినీ ముందుగా గుర్తించి.వారికి ప్రత్యేక కంటి ఆపరేషన్ కూడా ప్రభుత్వం ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయవచ్చని చెప్పినారు.ఇట్టి క్యాంపు మిగతా ప్రైవేట్ డైవర్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈకార్యక్రమంలో డాక్టర్ వినయ్ సాగర్.చంద్ర శేఖర్, కంటి వైద్యుడు ఖాదర్.లీలమ్మ.పార్వతి, స్వరూపరాణి. హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్.తిరుపతయ్య గౌడ్.కొండయ్య.ల్యాబ్ ట్రైనింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## కౌకూర్ సామల లక్ష్మీ నగర్‌లో సీసీ రోడ్డు పనులు వేగం

**-ప్రజల అభ్యర్థనకు స్పందించిన అధికారులు...**

**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 1 మన వార్త :** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సహకారంతో 189వ డివిజన్ పరిధిలోని కౌకూర్ సామల లక్ష్మీ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. యాప్రాల్ ప్రాంతంలోని పార్క్ రోడ్డును 4 మీటర్ల నుండి 6 మీటర్ల విస్తీర్ణంతో విస్తరించాలని స్థానికులు పలువార్లు జీహెచ్ఎంసీ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల అవసరాన్ని గుర్తించిన అధికారులు సానుకూలంగా స్పందించి రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ రోడ్డును విస్తృతంగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేసి ఈ పనులను ప్రారంభించగలిగామని తెలిపారు. పండుగలు, సామూహిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఈ రోడ్డు అభివృద్ధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా మిగిలిన అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని, మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మరిన్ని రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అడ్వైజర్ గౌరీనాథ్, కవిత, ఖలీల్, కాంగ్రెస్ నాయకుడు సోను కె.ఆర్.గౌడ, రేష్మా తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ పెండేలా అశోక్ ఆధ్వర్యంలో నూతన మహిళా సంఘ భవన భూమి పూజ




**వెంకటాపూర్ రామప్ప01 మన వార్తా ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి.ఐతీ,,దనసరి.అనసూయ(సీతక్క)గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనలమేరకు వెంకటాపూర్(రామప్ప)మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో నూతన సర్పంచ్-పెండేల.అశోక్ ఆధ్వర్యంలో నూతన మహిళాసంఘం భవన నిర్మాణ నిమిత్తమై ముగ్గుపోసి,పనులు ప్రారంభం చేస్తుండగా,,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి హాజరై,కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారితోపాటు,,గ్రామంలోని సీనియర్ నాయకుకు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘాల సోదరీమణులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఘనంగా శ్రీ మైసమ్మ తల్లి మండల పూజలు



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఏప్రిల్ 1 మన వార్త :**మల్కాజ్‌గిరి నియోజకవర్గం లోని అల్వాల్ డివిజన్ పరిధిలో ఆదర్శనగర్ శ్రీ మైసమ్మ తల్లి మండల పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, ప్రాంత ప్రజల సంక్షేమం, శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శాలంరెడ్డి నరసింహ యాదవ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నేమూరి శ్రీధర్ గౌడ్, యాదగిరి గౌడ్, సెంథిల్, సాజిద్, అరవింద్, సంపత్ యాదవ్, రమేష్ తదితరులతో పాటు స్థానిక కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాంతీయ దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# పౌల్ట్రీ కంపెనీల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చికెన్ షాపుల బంద్

**- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ నిరసన...**

**గజ్వేల్, ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యపూరిత ధోరణిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా, బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పౌల్ట్రీ కంపెనీలు వ్యాపారులకు ఇచ్చే మార్జిన్లను భారీగా తగ్గించి, పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణ ఖర్చులు పెరిగి, లాభాలు లేక చికెన్ సెంటర్ల యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారం చేయడం సాధ్యం కావడం లేదని వారు స్పష్టం చేశారు. పౌల్ట్రీ యాజమాన్యాలు వ్యాపారుల శ్రమను దోచుకుంటూ, అన్యాయమైన నిబంధనలతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. తగ్గించిన మార్జిన్లను వెంటనే పునరుద్ధరించి, వ్యాపారులకు న్యాయం చేసే వరకు మా నిరసన కొనసాగుతుందన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు షాపులను మూసి ఉంచడానికి వెనుకాడబోము అని సంఘం నాయకులు తేల్చి చెప్పారు. పౌల్ట్రీ కంపెనీల అన్యాయానికి వ్యతిరేకంగా తాము చేస్తున్న ఈ పోరాటంలో ప్రజలు, వినియోగదారులు సహకరించాలని అసోసియేషన్ కోరింది. సామాన్యుడికి తక్కువ ధరకు చికెన్ అందాలన్నా, చిన్న వ్యాపారులు బతకాలన్నా ఈ పోరాటం తప్పనిసరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఇమామ్, హుస్సేన్, తిరుపతి, కార్యదర్శులు రాజు, ముస్తఫా, మాజీ అధ్యక్షులు శేఖర్, జహీర్, సభ్యులు బాలకృష్ణ, గౌస్, నాగరాజు, రఫీ, షాదుల్లా, సత్తయ్య, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు




## గంభీరావుపేట లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**-మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో...**



**మన వార్త/ ప్రతినిధిగంభీరావుపేట ఏప్రిల్ 1** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లబ్ధిదారులకు బుధవారం రోజుమొత్తంగా 79 చెక్కులు సీయం సహాయ నిధుల నుండి3 కోట్ల 16 లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం రోజు గంభీరావుపేట మండల కేంద్రంలో గల షాది ఖానా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ మరియు మేజర్ గ్రామపంచాయతీ గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ,నర్సాగౌడ్ వారి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం గౌరీ శంకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, నిశాంత్ ,నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు, రాజ మల్లయ్య, గోపగారి లక్ష్మీనారాయణ, యువ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా భవనాల నిర్మాణ పలను పరిశీలించిన డిఆర్డిఓ శ్రీనివాసరావు...



**చిన్న శంకరం పేట ఏప్రిల్ 1 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలోని జంగారాయి, చందాపూర్, గ్రామాలలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మహిళా భవనాలను డిఆర్డిఓ శ్రీనివాసరావు పరిశీలించారు, నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని నిర్మాణాల్లో నాణ్యతాలోపం ఉండకూడదని ఆయన సూచించారు, అనంతరం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈనెల 2వ తేదీన నిర్వహించే గ్రామ సభలపై పలు సూచనలు సలహాలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ ఈజిఎస్ ఏపీవో రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.


# ఎన్ సీ సంతోష్ ను కలిసిన మున్సిపల్ కార్మికులు



**గజ్వేల్ ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోదాదాపు 50 మంది మున్సిపల్ కార్మికులకు గత 6నెలల నుండి జీతం రాకపోవడంతో బి ఆర్ ఎస్ యువ నాయకుడు కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ సీ సంతోష్ ను కలిసి వారి బాధని వ్యక్తం చేశారు,మున్సిపల్ కార్మికులు కలవగా ఇట్టి విషయం పై స్పందించి మున్సిపల్ అధికారులతోని అలాగే మునిసిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ గారిని మరియు వైస్ చైర్మన్ కళ్యాణ్కర్ పద్మబాయ్ నర్సింగ రావు గారిని, సిఐటియు నాయకులు ఎల్లన్న గారితో మరియు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు శివకుమార్ గారితో కలిసి ఇట్టి విషయం లో మునిసిపల్ సిబ్బందికి తగు న్యాయం చేయాలనీ గతంలో అధికారులు చేసిన తప్పిదాలకు సిబ్బందిని ఇబ్బందికి గురిచేయవద్దని, ఇట్టి విషయం తదుపరి జరగబోయే కౌన్సిల్ మీటింగ్ లో తీర్మానం చేసి అవసరమైతే కౌన్సిల్ సభ్యులు అందరు కలెక్టర్ గారి దృష్టికి తీసుకవెల్లి ఇకపై వీరి జీతం విషయంలో మరెప్పుడు సమస్యలు తలెత్తకుండా తగు సూచనలు సి డి ఎం ఏ డిపార్టుమెంటు కి ఇచ్చే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క రాక

**-సర్పంచ్ మామిడి చెట్టి సుగుణ స్వామి మంత్రి సీతక్క కి స్వాగతం సుస్వాగతం...**



**వెంకటాపూర్ రామప్ప ఏప్రిల్01 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్ గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంల్లో ఏప్రిల్ 2 గురువారం నాడు PV ఫంక్షన్ హాల్ నందు జరగనున్న గ్రామసభలు మరియు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి.Dr,,దనసరి.అనసూయ(సీతక్క) స్వాగతం పలకాలని కోరిన వెంకటాపూర్ గ్రామ సర్పంచ్/మామిడిశెట్టి.సుగుణ-స్వామి .కావున,మండలంలోని రాష్ట్ర నాయకులు,జిల్లా-మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు,మహిళా సంఘాల సోదరీమణులు,యువజన కాంగ్రెస్ నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## తెలంగాణ జాగృతిలోకి కూర సురేష్

**-బిసి సామాజిక వర్గం అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ నుండి జాగృతిలోకి...**



**మన వార్త/ప్రతినిధి గంభీరావుపేట మండలం ఏప్రిల్ 1** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూ ర సురేష్ పటేల్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు, ఎర్ర నరసయ్య, రంగారావు, ఉన్నారు,కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.బిఆర్ఎస్ విడిచిన కీలక నేత.. మున్నూరు కాపు సామాజిక వర్గం నేత.2001తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడు బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ, బి ఆర్ ఎస్ పార్టీని వీడడం.. చర్చనీయంగా మారిపోయింది.. ప్రస్తుతం రాష్ట్ర మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ముఖ్య నాయకుడు మండలంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం నేత రాష్ట్రంలో ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు ప్రజాప్రతినిధు లతో పాటు మంచి పట్టున నాయకుడు ఇప్పుడు జన జాగృతి పార్టీలోకి చేరడం బి ఆర్ ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పుకోవచ్చు, సామాజిక వర్గం న్యాయం జరుగుతలేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం నుండి ఇప్పటివరకు 2001 నుండి 2026 వరకు పార్టీలో కీలకంగా పని చేసినప్పటికీ బీసీ సామాజిక వర్గానికి అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి గుర్తింపు రాలేదని, దానికి తోడు ఒక పార్టీ కార్యకర్త ఎన్ని సంవత్సరాలు పని చేసినప్పటికీ ఒక ఎమ్మెల్యే ను నేరుగా కలవకపోవడం సమస్య చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న ఎంతోమంది ఉన్నారని, సరియైన గుర్తింపు లేక పార్టీ వీడినట్టు సమాచారం.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ఏప్రిల్1 మన వార్త ప్రతినిధి** ములుగు,మల్లంపల్లి,వెంకటాపూర్ మండలాలకి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి , ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ,జిల్లా సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త అడ్మిషన్లకై అధ్యాపకుల ప్రచారం



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 1** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-20 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారు మాట్లాడుతూ, దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి గంభీరావుపేట పరిసర ప్రాంత గ్రామాలలోని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించాలని అధ్యాపకుల కు సూచించారు. 2026 -27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి ఎస్ సి బి జెడ్ సి ప్రథమ సంవత్సర కోర్సుల్లో చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే చదువు మానేసిన ( డ్రాప్ అవుట్ ) విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు అదనపు ఫీజులు లేవని, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు, ఉపకార వేతనాలు, సైన్స్ ల్యాబ్, అనేక సౌకర్యాలతో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నెట్, సెట్, పిహెచ్డి వంటి ఉన్నత అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, I తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) వ్యవస్థాపక దినోత్సవం



**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట ఏప్రిల్ 1** గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో దోసల చంద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన పుస్తకంలో సమర్పించిన మార్గదర్శకాలు, పనితీరు మరియు దృక్పథం ప్రకారం ఆర్‌బిఐని రూపొందించారు. "రూపాయి సమస్య - దాని మూలం మరియు దాని పరిష్కారం" అనే శీర్షికతో ఉన్న ఆ పుస్తకాన్ని హిల్టన్ యంగ్ కమిషన్‌కు సమర్పించారు. హిల్టన్-యంగ్ కమిషన్ అని కూడా పిలువబడే 1926 నాటి భారత కరెన్సీ మరియు ఆర్థిక వ్యవహారాల రాయల్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఈ బ్యాంకును ఏర్పాటు చేశారు.డాక్టర్ అంబేద్కర్ గారి అవిశ్రాంత కృషి ఫలితంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. ఆర్థిక శాస్త్ర మాంత్రికుడు, మానవ హక్కుల సమరయోధుడు అయిన ఆయనకు ఈ రోజున మన హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాము. ఆయన దార్శనికతే నేటి ఆధునిక భారతదేశానికి రూపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి జిల్లా కోకన్వీనర్ ఏడబోయిన రాజు బండ రమేష్ లు పాల్గొన్నారు

## జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన చేగుంట...



**చేగుంట ఏప్రిల్ 1 ( మన వార్త ప్రతినిధి)**హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా చేగుంట మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభతో పులకరించి పోయింది. స్థానిక హనుమాన్ దేవాలయ ఆవరణలో శ్రీ కార్తవీర్య యోగాశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ సభ్యుల సహకారంతో భక్తులకు అత్యంత క్రమశిక్షణతో అన్నదాన ప్రసాద వితరణ గావించారు. అనంతరం నిర్వహించిన హనుమాన్, శ్రీ రాముని విగ్రహాలతో శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. ఆంజనేయ స్వామి రథాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించగా, భక్తులు నీరాజనాలు పలికారు. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' నినాదాలతో చేగుంట వీధులను హోరెత్తించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. హనుమంతుడు కేవలం భక్తికి మాత్రమే కాదు, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, శారీరక దారుఢ్యానికి చిహ్నమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను, దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టకుండా, ఆంజనేయుడిని ఆదర్శంగా తీసుకుని బలిష్టమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్దల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్యామ్, మండల అధ్యక్షులు సోమ సురేష్ భూపాల్ రెడ్డి,శ్రీ కార్తవీర్య యోగాశ్రమం అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్,సంతోష్,లక్ష్మణ్ రావ్,మనోహర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద్రుగు సతీష్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు చింతల భూపాల్, అయిత పరం జ్యోతి, వార్డు సభ్యులు సాయిబాబా, శ్రీరమణి శ్రీనివాస్, ఆరిఫ్, సుఖేందర్ తో పాటు ఆశ్రమ ప్రతినిధులు నాంపల్లి, భూపాల్ రెడ్డి, శంకర్, ఇతర సంఘాల కార్యకర్తలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపును సీజ్ చేసిన అధికారులు




**నార్సింగి, ఏప్రిల్ 1: ( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ శివారులో ఎస్సీ కాలనీలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సహాయక డైరెక్టర్, మైన్స్ & జియాలజీ మెదక్ ఆదేశాల మేరకు తహసీల్దార్ గ్రేసీ బాయి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలిసి స్థలాన్ని పరిశీలించగా సుమారు 18 ట్రాక్టర్ల ఇసుక నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం పంచనామా నిర్వహించచారు, అక్రమంగ ఇసుక నిల్వలను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## ప్రజలకు పోలీస్ సేవలు చేరువయ్యేలా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పక్కాగా అమలు చేయాలి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 01 (మనవార్త ప్రతినిధి)**పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా ఉంచాలి గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలి: జిల్లా ఎస్పీ. బుధవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (VPO) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ, అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పదిర వద్ద గల ఇసుక రీచ్‌ను తనిఖీ చేసి,ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణపై అరా తీశారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, నిల్వలు ఉంచినా వారిపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.నేరాల నియంత్రణకు, దొంగతనాల నివారణకు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని ఎస్పీ, తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, విస్తృతంగా వాటి ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు.ఎస్పీ ,వెంట ఎస్.ఐ రాహుల్ రెడ్డి, ఉన్నారు.

## సీజ్ చేసిన ఇసుక నేడు వేలం...



**నార్సింగి ఏప్రిల్ 1(గురువారం)( మన వార్త ప్రతినిధి )** నార్సింగ్ మండలం షేర్ పల్లి గ్రామంలో ఈనెల 1వ తేదీన అక్రమంగా నిర్వహించిన ఇసుక డంబులను సీజ్ చేయడం జరిగిందని సీజ్ చేసిన ఇసుకను నేడు మధ్యాహ్నం 3 గంటలకు నార్సింగి తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో వేలం నిర్వహించనున్నారు.వేలంలో పాల్గొనదలచిన వారు నేడు మధ్యాహ్నం 12 గంటలలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ప్రభుత్వ శాఖల్లో కార్య కలాపాలు ఆన్లైన్లోనే జరగాలి...

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ఏప్రిల్ 01**ప్రభుత్వ కార్యకలాపాల ఫైలు ఆన్లైన్ లోనే వేగంగా ఫైళ్ళ పరిష్కారం చూపడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఈ-ఆఫీస్ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మరింత వేగం , పారదర్శకత , పర్యవేక్షణ పెంచేందుకు అన్ని ప్రభుత్వ శాఖల్లో కార్య కలాపాలు ఆన్లైన్లోనే జరగాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ఏప్రిల్ 01-2026 నుండి అన్ని శాఖల్లో ప్రతి ఫైలును ఆన్లైన్లోనే నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి విభాగం నుండి సాధారణ పరిపాలన వరకు అన్ని ఈ-ఆఫీస్ ద్వారానే ఫైల్ల పరిష్కారం జరుగుతాయని అన్నారు. ఈ ఆఫీస్ తో ప్రభుత్వ అధికారులకు సులభంగా పనులు జరుగుతాయని , అలాగే వేగంగా ఫైళ్ళ కదలిక పూర్తవడంతోపాటు పారదర్శకత ఉంటుందన్నారు. కలెక్టరేట్ లోని ఏ.బి.సి.డి.ఈ తదితర సెక్షన్ లోని అధికారులు సాధారణ పరిపాలనతో పాటు రెవెన్యూ , లా అండ్ ఆర్డర్ , భూ సేకరణ , ప్రభుత్వ భూములు , కోర్టు కేసులు , సంక్షేమ పథకాలు , ప్రభుత్వ శాఖలో సంబంధిత ఉద్యోగుల పేరుతోనే (నేమ్ బెస్ట్ మెయిల్ ఐడి) క్రియేట్ అవుతుందని అన్నారు. మెయిల్ ఐడి తోనే అధికారుల అన్ని విధులు ఆన్లైన్లో కొనసాగించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు టోకెన్లు ఇవ్వడం జరిగిందని ఇక నుండి టోకెన్ల ద్వారానే ఈ సైన్ ద్వారానే ఫైళ్ళ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.వీటితోపాటు జిల్లాలో ఆయా శాఖల పరిధిలో అభివృద్ధి , సంక్షేమ పరిపాలన విధులకు సంబంధించినవి ఆ శాఖ విభాగాధిపతి నుంచి జిల్లా కలెక్టర్ కు చేరుతాయన్నారు. ఈ ఫైలు అన్ని దాదాపు ఆన్లైన్లోనే కలెక్టర్ వద్దకు చేరుతాయని కలెక్టర్ ఆ ఫైలను పరిశీలించి తదుపరి చర్యలకై పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భూ భారతి , ప్రజా పాలన తదితర దరఖాస్తుల పరిష్కారం ఆన్లైన్ ద్వారానే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. అనంతరం ఈ ఆఫీస్ నిర్వహణ పై అన్ని శాఖల అధికారులకు , సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ డిస్టిక్ మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , అన్ని శాఖల జిల్లా అధికారులు , ఈ. డిస్టిక్ మేనేజర్ సాయి కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి...

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో డిఐపిసి , టీజీ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజీ-ఐ-పాస్ కి సంబంధించిన వివిధ శాఖలను కలెక్టర్ సమీక్షిస్తూ అధికారులందరూ నిర్ణీత కడుపులోగా ఆమోద నిబంధనలను చేయవల సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సబ్సిడీ దరఖాస్తులు , పరిశ్రమలకు బుధవారం ముడి సరుకులు కోల్ , ఆల్కహాల్ సిఫారసు చేయడానికి ఆమోదించ నైనది. సమావేశ ప్రారంభంలో టీఎస్ ఐపాస్ , టిఐడిఈఏ , టిపిఆర్ఐడి స్కీం ల గురించి వివరించి , నేటి అజెండా గురించి ప్రస్తావించి ఆమోదమునకు కమిటీ నివేదించనైనది. ప్రవేశపెట్టిన అన్ని అజెండా అంశాలను కమిటీ ఆమోదించనైనది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్ , ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ పి సి బి వెంకన్న , జిల్లా మైన్స్ అధికారి రవి కుమార్ , ఫ్యాక్టరీస్ అధికారి జంగయ్య , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి...

**-జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్01** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించే ఏకరూప దుస్తులను పకడ్బందీగా కుట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. ప్రతీ విద్యార్థి కొలతలు తీసుకుని , ఆ కొలతల ప్రకారం దుస్తులు కుట్టాలని శిక్షణ పొందుతున్న స్వయం సహాయక సంఘం మహిళలకు సూచించారు. దుస్తులు కుట్టడానికి వాడే దారం , గుండీలు నాణ్యమైన వాటిని ఉ పయోగించాలి అన్నారు. దుస్తులకు వేసే కుట్లు కూడా దగ్గరగా వేసి , మధ్యలో చినిగిపోకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలు తమ స్వంత పిల్లలకు దుస్తులు తయారు చేసిన విధంగా భావిస్తూ , నాణ్యమైన వాటిని అందించాలన్నారు. భువనగిరి పట్టణంలో ఉన్న విదిత కుట్టు శిక్షణా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కేంద్రాన్ని ఆయన బుధవారం రోజు సందర్శించి , శిక్షణ జరిగే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి , డి ఆర్ డి ఏ జిల్లా ఏ.పీ.ఎం. పసునూరి రమణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు అబ్దుల్ వాజీద్ కుటుంబానికి అండగా ఉంటా :కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి ఏప్రిల్.01.మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో రోడ్డు ప్రమాదం వివరాలకు వెళ్తే సుమారు రాత్రి 8:30 గంటలకు లారీ అసోసియేషన్ లో అబ్దుల్ వాజిద్ తన లారీని లారీ అసోసియేషన్ లో పెట్టి బయటికి వచ్చి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన బైక్ ఢీకొట్టడంతో బలమైన గాయాలు అయ్యాయి.కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది.అబ్దుల్ వాజిద్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. హైదరాబాద్ సమీపంలో వెళ్లిన తర్వాత మృతి చెందడంజరిగింది.అక్కడినుండి డెడ్ బాడీని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి మృతుని కుటుంబా సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనుచేయడానికిముందుంటాననిఅన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రకాంత్ రెడ్డి. రమాకాంత్ రెడ్డి. రాజేష్ కుమార్. మక్బూల్. ఇజాజ్. సదానంద్ గౌడ్. ఏ.పీ.మల్లయ్య. పడకంటి వెంకటేష్ .మహేష్. నవీన్. తదితరులు ఉన్నారు



## యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఆకస్మిక తనిఖీ...

**-సెంటర్లోని సౌకర్యాలను పరిశీలించిన అదనపు కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్01** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మాపురంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్థానిక ఏ.బి.సి సెంటర్లోని ఉన్నటువంటి సౌకర్యాలను పరిశీలించి జిల్లాలోని 5 పురపాలక సంఘాలకు అనగా మోత్కూరు , ఆలేరు , యాదగిరిగుట్ట , భువనగిరి , పోచంపల్లి లకు సంబంధించిన వీధి కుక్కల అన్నింటికీ కూడా ఇక్కడే స్టెరిలైజేషన్ , వ్యాక్సినేషన్ చేయుటకు గాను తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ కొండల రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు పనుల ప్రారంభించిన సర్పంచ్ సత్యనారాయణ...

**చేగుంట ఏప్రిల్ 1( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం పులి తిమ్మాయిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సత్యనారాయణ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పనిచేయడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని గ్రామానికి మరి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు అందరు కూడా సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, తో పాటు ఉపసర్పంచ్ లావణ్య, పాలకవర్గ సభ్యులు ,యాదగిరి, స్వామి, అంజాగౌడ్, వెంకటమ్మ, మనుష, నర్సింలు, రాణి, తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సిమెంట్ పంపిణి

**కల్వకుర్తి. ఏప్రిల్01.మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మలే రవీందర్ రెడ్డి సహకారంతో అసంపూర్తిగా ఉన్న మార్చ యాదమ్మా, చినుకుంట్ల అలివేలు, కొట్ర లక్ష్మయ్య ఇండ్లకు కావాల్సిన సిమెంటను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుమలేరామచద్రారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అండగాఉంటూసహాయసహకారాలుఅందజేస్తామనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ , వెంకట్ రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, అంజమ్మ, శారదా, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం, నాయకులు పెంటయ్య, శ్యామ్లాల్, వెంకటయ్య,యాదగిరి నరేష్ , శివ, ప్రశాంత్, కుమార్, ,యాదయ్య, నర్సింహా, లక్ష్మయ్య రాములు, చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి...

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01** వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16.72 లక్షలు మొక్కలు నాటాలన్నారు. మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు. డి ఆర్ డి ఏ , అటవీ , అగ్రికల్చర్ , హార్టికల్చర్ , జిల్లా పంచాయతీ , ఇరిగేషన్ , ఆర్ అండ్ బీ , మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. 2026 జూన్ మాసంతంలోగా ప్లాంటేషన్ లకు సంబంధించిన ప్రదేశాలను గుర్తించి , వెంటనే ముందస్తు పనులను చేపట్టి జులై మాసంలో మొక్కలు నాటుటకు సిద్ధంగా ఉండాలన్నారు. అదే విధంగా ముఖ్యంగా మున్సిపాలిటి లలో పచ్చదనం తక్కువగా ఉన్నందున , మొక్కలు నాటే ప్రదేశాలు కూడా తక్కువ కాబట్టి వాటిని గుర్తించి, ఎత్తైన మొక్కలు హెచ్ఎండిఏ వారిని పొంది నాటగలరని కోరారు. మున్సిపాలిటిల పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ ప్రదేశాలను గుర్తించి అటవీ శాఖకు వివరములు సమర్పించిన యెడల వారు అట్టి ప్లాంటేషన్ లను చేపట్టగలరని తెలియ జేశారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి , ఆ ప్రదేశాలు టి.జి.ఎఫ్.ఎం.ఐ.ఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని ఆన్నారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి అధికారులు , వివిధ జిల్లా అధికారులు , మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్ సావిత్రి పోచయ్య యాదవ్...

**చిన్న శంకరం పేట ఏప్రిల్ 1( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం బాగిర్తి పల్లి గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు స్థానిక సర్పంచ్ సావిత్రి పోచయ్య యాదవ్ బోరు వేయించడం జరిగింది, గ్రామపంచాయతీ నిధులను సుమారు లక్ష రూపాయలు వెచ్చించి బోర్ వేశారు, మీరు పుష్కలంగా రావడంతో గ్రామంలో నీటి సమస్య తీరుతుందని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడడం జరుగుతుందని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రి పోచయ్య యాదవ్, ఉపసర్పంచ్ మహేష్, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు యాక్షన్

### కౌకూర్ కాలనీల్లో డ్రైనేజీ పనులకు శ్రీకారం

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 1 మన వార్త :**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డైనమిక్ నాయకత్వంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయి.ఈ నేపథ్యంలో అల్వాల్ సర్కిల్ పరిధిలోని 189వ డివిజన్ యాప్రాల్ ప్రాంతంలో ఉన్న కౌకూర్ మల్లికార్జున నగర్ కాలనీ మరియు మల్లికార్జున నగర్ ఫేజ్2లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కీలక అడుగులు పడుతున్నాయి.హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) యాప్రాల్ సెక్షన్ అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది లక్ష్మణ్‌తో కలిసి సంబంధిత ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ కొలతలను ప్రారంభించారు.కాలనీల్లో సరైన సీవరేజ్ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో కాలుష్య నీరు నిల్వవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలు ప్రజల దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యలను త్వరితగతిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి, సమగ్ర ప్రణాళికతో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యలకు ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అధికారులు చేపట్టిన కొలతల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, నిఖిల్, రాధాకృష్ణ, రోహిత్, భాగ్యలక్ష్మి, అరుణ, జయ మాధురి, తేజ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ యువ నాయకులు శివరాజ్, కిరణ్, రాజ్ కుమార్, ఆకాష్ కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అంటూ స్థానిక నాయకులు ముందుకు రావడం అభినందనీయమని ప్రజలు పేర్కొన్నారు. త్వరలోనే మల్లికార్జున నగర్ ప్రాంతం పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యేలు...

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని స్థానిక పి ఆర్ జి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పంజల రామాంజనేయులు గౌడ్ తండ్రి పంజలనారాయణ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




## ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది..

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి..**

**కల్వకుర్తి ఏప్రిల్01మన వార్త ప్రతినిధి** కర్తాల్ మండల కేంద్రంలో ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఆధ్యాత్మిక చింతన భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉమ్మడి మహబూబ్నగర్ డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ దోనోదుల కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ ఇరుముడి పూజా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎనుమల రమేష్, ఎంగలి భాగ్యలక్ష్మి రఘు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీఅధ్యక్షుడులక్ష్మీనరసింహారెడ్డి, రామ్ నుంతల సర్పంచ్ శ్రీను నాయక్, రామ్ చందర్ హాజరయ్యారు.ఈసందర్భంగాగణపతిహోమం,ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తమాట్లాడుతూహనుమాన్ మాలధారులు మండల దీక్ష 41 రోజు కఠిన నిష్ఠ తరువాత స్వామికి సమర్పించే పవిత్రమైన సమర్పణ ఇరుముడి జరుగుతుందని అన్నారు.పోలేపల్లి గ్రామం అంత హనుమాన్ నామస్మరణతోమారుమోగింది ముఖ్యంగా ఆంజనేయ స్వామి భక్తులు మాలధారులు పెద్ద ఎత్తున హాజరై ఇరుముడి కట్టుకున్నారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రనాయక్, ఉప సర్పంచ్ శ్రీను, నాయకులు మాజీ సర్పంచులు జోగు వీరయ్య, లాలయ్య, సుక్కమ్మ, లాయక్ అలీ, రాయకంటి సురేష్, శ్రీను, హేమ్లా బావోజి, గన్యా నాయక్, బద్రి నాయక్, మహేష్ గౌడ్, శాంతి లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గజ్వేల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**-బార్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తా ...**

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్ ...**

**గజ్వేల్ ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కోర్టు ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ సాగర్, నూతన పాలకవర్గం సభ్యులు ఎన్నికల అధికారులు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో కిరణ్ సాగర్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు ఆయనతోపాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం నిర్వహించారు, నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన న్యాయవాదులు వారికి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా కిరణ్ సాగర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గజ్వేల్ బార్ అసోసియేషన్ గౌరవాన్ని మరింత పెంచడానికి, బార్ అసోసియేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, న్యాయవాదుల సమిష్టి కృషితో, న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా ముందుంటామని, కోర్టులో త్వరితగతిన న్యాయం చేకూరే విధంగా అందరితో సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్ చారి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, సహాయ కార్యదర్శి ఉమారాణి, కోశాధికారి అశోక్, క్రీడలు మరియు లైబ్రరీ అబ్దుల్ గఫార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, పరమేశ్వర్,అనూష,అంజలి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు



## మామిడ్యాల గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ

**గజ్వేల్ , ఏప్రిల్ 01 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ములుగు మండలం పరిధిలోని మామిడ్యాల గ్రామ పునరావాస కాలనీ లో దీర్ఘకాలంగా వేధిస్తున్న శ్మశాన వాటిక సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీలో శ్మశాన వాటిక లేకపోవడంతో మృతుల అంత్యక్రియల నిర్వహణకు గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, బుధవారం నాడు సర్పంచ్ ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో స్థల పరిశీలన మరియు భూమి పూజ నిర్వహించారు. ములుగు ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి, శ్మశాన వాటిక నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి సరిహద్దులను చూపించారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని అప్పగించిన వెంటనే, సర్పంచ్ ఎడ్ల పోచయ్య, గ్రామ ప్రముఖులతో కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మామిడ్యాల గ్రామం ఏర్పాటు జరిగినప్పటి నుండి శ్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎట్టకేలకు స్థలం కేటాయించేలా కృషి చేశామని తెలిపారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ సత్తయ్య చారి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అనిల్, రంగయ్యా, స్వామి, బాలకృష్ణ, పొట్ట గణేష్, పొట్ట రఘు, భాస్కర్, జీడికంటి స్వామి, సత్తయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ మృత దేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన సురేష్ యాదవ్ (కానిస్టేబుల్) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దివంగతుల కుటుంబ సభ్యులను పరామర్శించి , ఈ దుర్ఘటన పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని , ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సురేష్ యాదవ్ అకాల మరణం పోలీసు శాఖకు , ప్రాంతానికి తీరని లోటని పేర్కొంటూ , దివంగతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1( మన వార్త ప్రతినిధి )**కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ , పి హెచ్ సీ ఎంపీ బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా రోగనిరోధక టీకాల కార్యక్రమం (ఇమ్యునిజేషన్ సెషన్) ను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, చిన్నారులకు టీకాలు వేయించే తల్లిదండ్రులతో మాట్లాడి, టీకాల ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఎంపీ హెచ్ ఏ (పురుషులు) సూపర్వైజర్లతో సమావేశమై, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, గ్రామ స్థాయిలో జరుగుతున్న సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సిబ్బందికి పలు ముఖ్య సూచనలు జారీ చేశారు:ప్రతి గ్రామంలో ఆరోగ్య విద్యా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాలి సిబ్బంది తమ టూర్ డైరీలను ప్రతిరోజూ సమయానికి పూర్తి వివరాలతో నిర్వహించాలి.నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకలాపాలన్నింటికీ సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలి గ్రామ స్థాయిలో నిర్వహించిన సమావేశాలు, శిబిరాలు, అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజల వివరాలు, వారి సంతకాలు మరియు చర్చించిన అంశాల నిమిషాలను రికార్డుల్లో నమోదు చేయాలి ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచి, ప్రతి అర్హుడికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలిఅదేవిధంగా డెంగ్యూ, మలేరియా, ఫిలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ వ్యాధుల నివారణకు సంబంధించిన చర్యలను గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు దోమల పెరుగుదలను నివారించే చర్యలు, శుభ్రత, నిల్వ నీటిని తొలగించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పీఓ (సీహెచ్ఐ) డా. ప్రతాప్ , డా. జి. పవని ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని డీఎంహెచ్ఓ తెలిపారు.



## చౌడాపూర్ మండలం లో పర్యటించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**చౌడపూర్ (మన వార్త ప్రతినిధి)01 ఏప్రిల్2026:** ఈరోజు చౌడాపూర్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మితికంగా తనిఖీ చేశారు మండల పరిధి లోని చౌడాపూర్ లోని ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, రేషన్ షాప్,అంగన్వాడి కేంద్రం మరియు వివిధ ఫర్టిలైజర్ షాప్స్ లను, మండల పరిధి లోగల మరికల్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్,DEO రేణుక దేవి తనిఖీ చేశారు చౌడపూర్ మండల కేంద్రాన్ని విద్యావ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని చౌడపూర్ మండల ప్రజలకి హామీ ఇచ్చారు. చౌడపూర్ మండల తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంచందర్, MRO, MPDO,గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్, గ్రామపెద్దలు, యువకులు పాల్గోన్నారు.మండలమును తనిఖీ చేసిన పిదప సమస్యలను పరిష్కరించి, విద్యావ్యవస్థలో మెరుగైన విద్యను అండేటట్లుగా, మండలం అభివృద్ధి పథం లో ఉండేలా కృషిచేస్తామని చెప్పడం జరిగింది. తదుపరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ కలెక్టర్, జిల్లా విద్యాధికారులను సన్మానించడం జరిగింది.

## మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

**-పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (మన వార్త ప్రతినిధి )**దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ సేవ ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా? అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సంఘాలకు లోన్ ఇప్పించడం ఆర్పిల బాధ్యత..

**-అవినీతికి పాల్పడితే సహించేది లేదు...**

**-మున్సిపల్ కమిషనర్ అయాజ్, చైర్మెన్ ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట,ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. జమ్మికుంట లో ఆర్ పి లు వసుళ్ళకు పాల్పడుతున్నారని **మన వార్త పత్రికలో** వచ్చిన ఆర్ పి లు వసూళ్ల రాణిలు అనే వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఆర్పీ ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. అర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం...

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో టి- ఫైబర్ నెట్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్ నెట్వర్క్ కనెక్టివిటీ కల్పించడం , బ్రాడ్ బాండ్ , ఇంటర్నెట్ కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగు పరచడం , నెట్వర్క్ కేబుల్స్ , వాటర్ పైప్ లైన్స్ , భూగర్భ పవర్ కేబుల్స్ గల ప్రాంతాలలో త్రవ్వకాలు జరపగోరే స్థల యజమానులు / ఏజెన్సీస్ సి బోర్డ్ యాప్ ఉపయోగించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించడం వంటి విషయాల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , టి జి ఐ ఐ సి డిపార్ట్మెంట్ , టి ఫైబర్ , బిఎస్ఎన్ఎల్ , రిలయన్స్ , జియో ఇన్ఫో కమ్యూనికేషన్ లిమిటెడ్ , ఎయిర్టెల్ ప్రతి నిధులు పాల్గొన్నారు.




## నంది అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం..



**జమ్మికుంట,ఏప్రిల్ 01( మన వార్త (ప్రతినిధి):**నంది అవార్డు గ్రహీతలను బీసీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్ ఘనంగా సన్మానించారు.మార్చి 29నతెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జాతీయ పుర స్కారాల ప్రధానోత్సవం వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి నంది అవార్డులను అందజేశారు. జమ్మికుంట ప్రాంతము నుండి సామాజిక సేవ,మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూషి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసేవ రంగంలో టంగుటూరి రాజ్ కుమార్, విద్యా, సేవా రంగంలో చిటికెన వేణు,విద్యా, సేవా రంగంలో గుడిమిల్ల బలరాం, సామాజిక సేవా రంగంలో శ్రీరామోజు మహేంద్ర చారి , ప్రజా సేవా రంగంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి, సామాజిక సేవా రంగంలో రాంపెల్లి జయప్రకాష్ ఉగాది మహానంది జాతీయ పురస్కారం ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేశారు . బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సహజనటి రాధిక,బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదు గా అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. వివిధ రంగాల్లో సేవ చేసినందుకు గుర్తింపు గా వీరిని మహానంది జాతీయపురస్కారము ప్రధానోత్సవం ప్రధానం చేసినందుకు తెలుగు వెలుగు సాహితి వేదికకు వారికి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాసుల కిరణ్ కుమార్ ,బొజ్జ వేణు, దొడ్డె కిరణ్ కుమార్, సైదాబాద్ ఉపసర్పంచ్ ఉప్కు మల్ల తిరుపతి, పాత ప్రసాద్, పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...



**రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 01 (మన వార్త )**శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కళ నెరవేరుతుంది..




**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త (ప్రతినిధి):**ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా స్వంత గృహం కల నిజం కావడంతో కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో సంవత్సరాల ఆశలు, ఆకాంక్షలు నెరవేరిన ఈ సందర్భం వారి జీవితంలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.మున్సిపల్ పరిధిలోని మోత్కూలగూడెం లో బీట్ల రజిత కుమార్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని బుదవారం గృహప్రవేశం చేశారు. గృహప్రవేశ వేడుకలో భాగంగా వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ గణపతి పూజ, వాస్తు పూజ, హోమాలు నిర్వహించి, గృహంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నెలకొనాలని ప్రార్థించారు.గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ పాల్గొని గృహ యజమానులను మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు అనేది ఒక కళ ఆ కళను ప్రభుత్వం సాకారం చేయడం చాలా ఆనందకరం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు సురక్షితమైన నివాసాన్ని పొందుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సంతోషాన్ని, స్థిరత్వాన్ని తీసుకువస్తాయి" అని పేర్కొన్నారు.గృహప్రవేశ సందర్భంగా కౌన్సిలర్ పొనగంటి విష్ణువర్ధన్ గృహ యజమానులకు నూతన వస్త్రాలను సమర్పించి, వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## న్యాయవాదుల సమస్యలపై స్పందిస్తా

**–బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్....**

**వేములవాడ ఏప్రిల్ 01 (మన వార్త )**న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని వేములవాడ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీచే బుధవారం బార్ హాల్లో ఎన్నికల అధికారి తిరుమల్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, వృత్తి సంబంధిత ఇబ్బందుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. కోర్టు వసతుల అభివృద్ధి, యువ న్యాయవాదులకు ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకొని ముందుకు సాగుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి విజయం సాధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పిట్టల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, లైబ్రరీ సెక్రెటరీ మొగిలి సుజాత, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి వంగల కర్ణ, కోశాధికారి జెట్టి శేఖర్, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి సభ్యులు ఉల్లెందుల అనిల్, ఒద్యారపు వేణు కుమార్, వడ్లకొండ శ్రీకాంత్, బూర సరిత, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.



## కింగ్ బుద్ధ హాలీవుడ్ ఫిల్మ్ సాంగ్ ను లాంచ్ చేసిన శ్రీలంక కేంద్రమంత్రి సునీల్ సేనేవి

**హైదరాబాద్, ఏప్రిల్ 1(మనవార్త )** హైదరాబాద్ ఐటిసి కాకతీయ జరిగిన ఫంక్షన్లో శ్రీలంక బుద్ధిజం రిలీజియన్స్ కేంద్ర శాఖ మంత్రి డాక్టర్ శ్రీ సునీల్ సేనేవి కింగ్ బుద్ధ వుయ్ వాంట్ వరల్డ్ పీస్ అనే టైటిల్ సాంగ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఇరాన్, ఇజ్రాయిల్ ఉక్రెయిన్ రష్యా తో పాటు 50 దేశాల్లో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని కింగ్ బుద్ధ వుయ్ వాంట్ వరల్డ్ పీస్ సత్యారెడ్డి చేస్తున్న గొప్ప ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అమెరికాలో ప్రారంభించి థాయిలాండ్ మలేషియా వియత్నం కాంబోడియా లావోస్ ఇండోనేషియా లాంటి బుద్దిస్ట్ దేశాల్లో షూటింగ్ జరుపుకోవడం హర్షనీయమని ఆయన అన్నారు. త్వరలో తమ శ్రీలంక దేశంలో షూటింగ్ జరుపుకోవడానికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన అన్నారు. ప్రపంచ చరిత్రలో ఇన్ని బౌద్ధ దేశాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఏకైక చిత్రంగా కింగ్ బుద్ధ నిలిచిపోతుందని ఆయన అన్నారు. అన్ని బౌద్ధ దేశాల సహాయ సహకారాలు ఈ చిత్రానికి అందిస్తారని ఆయన ఆశించారు. అనుబాంబు దాడులకు గురైన హీరోషిమా నాగసాకి ఇప్పటికీ కోలుకోలేదని ఆయన గుర్తు చేశారు. మూడో ప్రపంచ యుద్ధం రాకుండా ఉండాలన్న ప్రపంచం శాంతి మార్గంలో నడవాలన్నా ప్రపంచానికి బుద్ధిజమే ఏకైక మార్గం అని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది బౌద్ధ బిక్షువులు పీస్ వాక్ చేస్తున్నారని కోట్లాదిమంది ప్రజలు వారిని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. కింగ్ బుద్ధ హాలీవుడ్ మూవీలో చిత్రీకరించిన సీన్లు కొన్ని తను చూసానని దర్శకుడు సత్యారెడ్డి అద్భుతంగా చిత్రీకరించాడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సునీల్ శనివిని కింగ్ బుద్ధ హాలీవుడ్ చిత్ర యూనిట్ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కింగ్ బుద్ధ చిత్ర దర్శకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల తన సినీ జీవితంలో కింగ్ బుద్ధ చిత్రం ద్వారా గౌతమ బుద్ధుని చరిత్రను ప్రపంచానికి అందించటం తో తన జన్మ ధన్యమవుతుందని ఆయన అన్నారు. 2027 లో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 100 భాషలకు పైగా విడుదల చేస్తామని ఆయన చెప్పారు. ప్రపంచంలో ఇంతవరకు రాని అత్యుత్తమ సాంకేతికను చిత్రానికి వాడుతున్నామని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగులోని గౌతమ బుద్ధుని జననం, బాల్యం విద్యాభ్యాసానికి సంబంధించిన సన్నివేశాలు నేపాల్ దేశంలోని హిమాలయాలు లుంబిని, ఖాట్మండు ప్రాంతంలో జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత విబూత్ తదితరులు పాల్గొన్నారు .



## కూలర్ కంటే చీప్‌గా పోర్టబుల్ ఏసీ ధర ఎంతంటే



**న్యూఢిల్లీ,** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ ఖర్చుతో చల్లదనం పొందాలని చూస్తున్న వారికి ఆన్‌లైన్ మార్కెట్‌లో కొత్త ఆప్షన్లు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా అమెజాన్ లో బడ్జెట్ ధరలో లభిస్తున్న మినీ పోర్టబుల్ ఏసీలు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి.ఇటీవల 'ఆర్టిక్ కూలర్ మినీ కూలర్' పేరుతో విక్రయానికి వచ్చిన ఈ చిన్న పోర్టబుల్ ఏసీ తక్కువ ధరతో మంచి ఆదరణ పొందుతోంది. ఈ పరికరం చిన్నదిగా ఉండి టేబుల్‌పై సులభంగా పెట్టుకుని ఉపయోగించుకోవచ్చు. గోడల్లో రంధ్రాలు చేయాల్సిన అవసరం లేకుండా, ఎక్కడికైనా తీసుకెళ్లే వీలుండటం దీని ప్రధాన ప్రత్యేకత.ఈ మినీ ఏసీలో మూడు రకాల గాలి వేగాల నియంత్రణ సదుపాయం ఉంటుంది. యూఎస్‌బీ ద్వారా పవర్ పొందే ఈ పరికరాన్ని మొబైల్ ఛార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో కూడా నడపవచ్చు. ఇందులో నీరు లేదా మంచు ముక్కలు వేసినప్పుడు చల్లని గాలి ఇస్తుంది. కొంతమంది మోడల్స్‌లో రాత్రివేళల్లో ఉపయోగపడే ఎల్ఈడి లైటింగ్ కూడా ఉంటుంది.ధర విషయానికి వస్తే, ఈ మినీ పోర్టబుల్ ఏసీ సుమారు రూ.599కే లభిస్తోంది. ఇతర కంపెనీల మోడల్స్ రూ.999 నుంచి రూ.1,299 వరకు అందుబాటులో ఉన్నాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో వ్యక్తిగత అవసరాలకు ఇవి బాగా ఉపయోగపడతాయి.అయితే, ఇవి పూర్తి స్థాయి ఏసీలలా పెద్ద గదులను చల్లబరచలేవు. కేవలం మీ చుట్టుపక్కల చిన్న పరిధిలో మాత్రమే చల్లదనం ఇస్తాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు మీ అవసరాలను బట్టి నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# స్వతంత్ర బాబు గా నరేష్...




**హైదరాబాద్,** టాలీవుడ్ సీనియర్ నటుడు వీకే నరేష్ మరోసారి తన నటనతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'శ్రీనివాస మంగపురం' నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాలో నరేష్ 'స్వతంత్ర బాబు' అనే విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. జీవితాన్ని తనదైన శైలిలో ఆస్వాదిస్తూ, ఎలాంటి నియమాలకు బంధించకుండా జీవించే స్వేచ్ఛాయుత వ్యక్తిత్వంతో ఈ పాత్రను మలిచినట్లు చిత్రబృందం తెలిపింది. ఫస్ట్ లుక్‌లో నరేష్ లుక్, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, ఈ పాత్రపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి 'ఆర్ ఎక్స్ 100' దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన సినిమాల్లో కనిపించే బలమైన భావోద్వేగాలు, విభిన్న పాత్రల మేళవింపు ఈ చిత్రంలో కూడా ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ సినిమాతో జయకృష్ణ ఘట్టమనేని, రాషా తడాని వెండితెరకు పరిచయం కానుండటం విశేషం. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. నరేష్ గతంలో చేసిన 'మళ్లీ పెళ్లి', 'సమాజవరగమన' వంటి సినిమాల్లో తన నటనతో మంచి పేరు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'శ్రీనివాస మంగపురం' సినిమాలో 'స్వతంత్ర బాబు' పాత్ర ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# 'ధురంధర్' డైరెక్టర్ కట్ సంచలనం...



**ముంబై,** బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ హీరోగా, దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన స్పై యాక్షన్ సిరీస్ 'ధురంధర్'పై ఇప్పుడు ఓ సంచలన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే పార్ట్ 1, పార్ట్ 2 చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించిన ఈ సిరీస్‌కు సంబంధించి మేకర్స్ కొత్త ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 'ధురంధర్' (పార్ట్ 1), 'ధురంధర్: ది రివెంజ్' (పార్ట్ 2) చిత్రాలను కలిపి ఒకే భాగంగా విడుదల చేయాలని యోచిస్తున్నారట. అంతేకాకుండా, ఎడిటింగ్ సమయంలో తొలగించిన సన్నివేశాలు, పూర్తి నిడివి గల యాక్షన్ సీక్వెన్స్‌లను జోడించి 'ఎక్స్‌టెండెడ్ డైరెక్టర్ కట్'గా సిద్ధం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ వెర్షన్ రన్‌టైమ్ ఏకంగా 7 గంటల 30 నిమిషాలుగా ఉండనున్నట్లు సమాచారం. భారతీయ సినీ పరిశ్రమలో ఇంత భారీ నిడివితో సినిమా విడుదల కావడం ఇదే తొలిసారి కావచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు హాలీవుడ్‌లో మాత్రమే ఇలాంటి భారీ డైరెక్టర్ కట్ వెర్షన్‌లు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ భారీ వెర్షన్‌ను కేవలం ప్రీమియం థియేటర్లలోనే ప్రదర్శించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. ఐమ్యాక్స్, హెచ్‌డీఆర్ వంటి ప్రత్యేక సాంకేతికతలతో ప్రేక్షకులకు అత్యద్భుతమైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో మేకర్స్ ముందుకు వెళు_న్నారని టాక్. ఏప్రిల్ 5 నుంచి ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌ను విడుదల చేసే అవకాశముందని వినిపిస్తున్నప్పటికీ, దీనిపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ వార్త నిజమైతే, భారతీయ సినిమాల్లో ఇది ఒక కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కూపర్ కాన్లీ అరంగేట్రం అదిరింది

## పాంటింగ్ ప్లాన్ సూపర్ హిట్



**న్యూఢిల్లీ,** ఐపీఎల్ 2026లో అరంగేట్ర మ్యాచ్‌లోనే కూపర్ కాన్లీ అదిరిపోయే ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. పంజాబ్ కింగ్స్ తరఫున ఆడిన కాన్లీ, గుజరాత్‌పై జరిగిన మ్యాచ్‌లో ఒంటిచేత్తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ జట్టుకు ప్రారంభంలో కాస్త ఒత్తిడి ఉన్నా, కాన్లీ తన క్లాస్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. కేవలం 44 బంతుల్లోనే 72 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టుకు విజయం అందించాడు. ఐపీఎల్ అరంగేట్రంలోనే మ్యాచ్ విన్నర్‌గా నిలవడం విశేషం. ఈ విజయానికి మరో ముఖ్య కారణం హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం. సాధారణంగా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే కాన్లీని ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాడు. ఈ నిర్ణయం సూపర్ హిట్ అయి, టాప్ ఆర్డర్‌లో ఆడిన కాన్లీ తన ప్రతిభను నిరూపించాడు. ఐపీఎల్ వేలంలో రూ. 3 కోట్లకు కాన్లీని కొనుగోలు చేసినప్పుడే అతడిపై పాంటింగ్‌కు విశ్వాసం ఉందని స్పష్టమైంది. ఎడమచేతి బ్యాటర్ కావడంతో జట్టులో లెఫ్ట్-రైట్ కాంబినేషన్‌కు కూడా ఉపయోగపడతాడని ముందుగానే భావించారు. ఇక బిగ్ బాష్ లీగ్‌లో కూడా కాన్లీ మంచి రికార్డు సాధించాడు. ఇప్పటివరకు 34 మ్యాచ్‌లలో 786 పరుగులు చేసి, బౌలింగ్‌లో 27 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో అతడిని మాజీ ఆటగాడు షాన్ మార్ష్‌తో పోలుస్తున్నారు. ప్రపంచ స్థాయి స్పిన్నర్ రషీద్ ఖాన్ బౌలింగ్‌ను కూడా కాన్లీ ధైర్యంగా ఎదుర్కొని కీలక పరుగులు సాధించడం గమనార్హం. ఇలాగే కొనసాగితే పంజాబ్ కింగ్స్‌కు ఈ సీజన్‌లో అతడు కీలక ఆటగాడిగా మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# భారత్-జింబాబ్వే మధ్య రెండు సిరీస్‌లు షెడ్యూల్ విడుదల



**హరారే,** టీమిండియా మరియు జింబాబ్వే మధ్య రెండు కీలక అంతర్జాతీయ సిరీస్‌లకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది జూలైలో భారత జట్టు జింబాబ్వేలో పర్యటించి మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుండగా, 2027 జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో వన్డే సిరీస్‌కు రానుంది. జింబాబ్వే క్రికెట్ బోర్డు జింబాబ్వే క్రికెట్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూలై 23, 25, 26 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నారు. భారత కాలమానం ప్రకారం అన్ని మ్యాచ్‌లు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్‌లో కూడా ఇరు జట్లు తలపడ్డాయి. చెన్నైలో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. అంతకుముందు 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత కూడా టీమిండియా జింబాబ్వేలో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడి 4-1 తేడాతో గెలుపొందింది. ఈ సిరీస్‌పై జింబాబ్వే క్రికెట్ మేనేజింగ్ డైరెక్టర్ గివ్‌మోర్ మకోనీ మాట్లాడుతూ, భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తాయని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్లతో సొంతగడ్డపై తలపడటం తమ ఆటగాళ్లకు గొప్ప అవకాశమని, ప్రపంచకప్‌లో చేసిన ప్రదర్శనను కొనసాగించాలనే లక్ష్యంతో ఈ సిరీస్‌కు సిద్ధమవుతున్నామని చెప్పారు. ఇక 2027 జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు జరుగనున్నాయి. అవి కోల్‌కతా (జనవరి 3), హైదరాబాద్ (జనవరి 6), ముంబై (జనవరి 9) నగరాల్లో నిర్వహించనున్నారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో ద్వైపాక్షిక సిరీస్ ఆడనుండటం విశేషంగా నిలిచింది. ఈ పర్యటనపై మకోనీ స్పందిస్తూ, రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో సిరీస్ ఆడటం చారిత్రాత్మక క్షణమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, తమ జట్టుకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com